18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 1 జనవరి 2025 | పేజీలు 10













నూ
త
న
సం
వ
త్స
ర
శు
భా
కాం
క్ష
లు







## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

**కౌన్సిల్ మీట్లో సవాలు ప్రతి సవాల్**
**సంవత్సరం చివరి కౌన్సిల్ సమావేశం రసాభాస**
**నాయుడుపేటలో హాట్ హాట్‌గా మండల కౌన్సిల్ సమావేశం**

5లో





## వాడవాడలా పింఛన్ల పంపిణీ పండుగ

**గూడూరు, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరంలో పంఛన్ల పంపిణీతో కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి ఎక్కడా కుంటుపడకుండా గ్రామాల్లోనూ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత జోరుగా సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి జరగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులుఇమి శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్‌రహీమ్, పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంఖ్యనే ప్రభుత్వ ధ్యేయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్. వి.ఎం.థామస్ సూచనల మేరకు ముస్లిం కాలనీ 88, 89వ బూతులు మరియు 92వ బూత్ బౌండవీధి 93 బూతు తూర్పు అరుంధతి వాడలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ డిఎల్‌డిఏ చైర్మన్ అక్కల తిరుమల నాథ్, మోహన్ రావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సాబీర్, బూత్ ఏజెంట్ నియాజ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, బూత్ ఏజెంట్ వాసుదేవ రెడ్డి, డేటా అబ్జర్వర్ కిషోర్, చిరంజీవి, ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## దుస్తులు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం కేపీ అగ్రహారం పంచాయతీ జాండ్లపేట గిరిజన కాలనీ చెందినవారికి అమ్మపల్లి పంచాయతీ ఆరోగ్య ఉప కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పిగా పనిచేస్తున్న రుక్మిణి గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ అందరూ వృద్ధులకు గ్రామంలో ఉన్న ప్రతిఒక్కరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుశేఖర్ రాజు అన్నారు. మంగళవారం ఓజిలి మండలంలోని చిలమాను చేను, గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుశేఖర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు. ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో భూ సమస్యలను, రెవెన్యూ తగాదాలను అరికట్టేందుకు అధికారులు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాంన్నారు. ప్రజలు భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులో పాల్గొని వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళింగ రాజు, పి.వెంకట రమణయ్య, శ్రీనివాసులు రాజు, సత్యం రాజు, సుబ్రహ్మణ్యం రాజు, చిన్న పెంచలయ్య, రఘురామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో ఎంపీ మిథున్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీ మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక రాహు కేతువు. స్వామి అమ్మవార్ల అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులతో ఆశీర్వదించి స్వామిఅమ్మ వారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నం వాసు నాయుడు, వర్క్ బోర్డ్ మాజీ చైర్మన్ షేక్ సిరాజ్ బాషా దేవ స్థానం మాజీ పాలక మండలి, సభ్యులు శ్రీవారి సురేష్, వెంకటేశ్వర్లు, యశ్వంత్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ని కలిసిన దళిత నేత దేవరాజ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమావేశంలో పలు అంశాల మీద చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన దళిత నేత దేవరాజు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ మేరకు జిల్లాలో జరుగు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల ప్రసాద్ రావు అధ్యక్షతన ఏడు నియోజకవర్గాల డీఎస్పీలు, ఆర్డీవోల సమక్షంలో వివిధ జిల్లా స్థాయి అధికారులతో సమావేశం చాలా ఆహ్లాదకరంగా ప్రారంభమైందనీ తెలిపారు. నూతన డిఎంసి సభ్యులు దళిత ఉద్యమకారుల సమస్యలను విన్న జిల్లా కలెక్టర్, ఎంపీ దగ్గుముళ్ల ప్రసాద్‌రావు తక్షణమే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం సమావేశం పూర్తయిన తర్వాత చిత్తూరు జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ గాంధీని కుప్పం నియోజకవర్గ దళిత నేత దేవరాజు, బాలచంద్రబాబు ఇద్దరు సంయుక్తంగా కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యల మీద ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ వర్ధంతి రోజు చిత్రపటానికి పూలమాల వేయకపోవడం. డివిజన్ స్థాయిలో జరిగిన కుప్పం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఎంట్రీ కమిటీ ఫోరం లేకపోవడం. రామాపురం, దళితవాడలో స్మశానం, సిమెంట్ రోడ్లు తాగునీరు కాలువలు నిర్మించాలని, మినీ గోకులంషెడ్లలో మాదిగలకు జరిగిన మోసాలు గురించి, శాంతిపురం మండలంలో రెగ్యులర్ ఎంఈఓ, ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ సర్వేలను నియమించాలని, ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏకసభ కమిషన్ శాంతిపురం సచివాలయాలు మాలలు మాదిగలగా మాదిగల మాదిగలగా నమోదయాలని, రామకుప్ప మండలం బంధార్లపల్లి లో అయితే రెడ్లు కూడా దళితులుగా నమోదయాలని కలెక్టర్ దృష్టి తీసుకురావడం జరిగిందని దేవరాజు తెలిపారు. రామాపురం ఎయిర్ స్టిక్ భూముల కోల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లించే విషయం ఇలాంటి పది రకాల సమస్యలతో కలెక్టర్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన కుప్పం ఆర్డీఓని కలిసి కొన్ని విషయాలు చర్చించమని చెప్పడం జరిగిందదని తెలిపారు.






## ఎస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర సందర్భంగా తయారుచేసిన డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారులు మండల వనరుల కేంద్రం వద్ద ఆవిష్కరణ చేశారు. ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి హేమ చంద్ర రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. జిల్లా అర్థిక కార్యదర్శి యువరాజు మాట్లాడుతూ నూతన సంవత్సరం ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మండల విద్యా శాఖ అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధి ఉపాధ్యాయులు మంచి సహకారం అందించారని, ఇలాంటి సహకారం ముందు కూడా అందించాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అందరు కలసి విద్య అభివృద్ధి లోమండలాన్ని టాప్ 10లో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సర్దార్, అటుకారు చంద్రశేఖర్, బాబు, నాగేంద్ర రాజు, అమర్నాథ్, మండల నాయకులు దేవయ్య, గురవయ్య, కార్తీక్, జగదీశన్, వేణు, దాము, ఈశ్వరయ్య, సునీత, నాగ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### డీఎస్పీ వివి.రమణ్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్:** కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనదారులు తలకు శిరస్త్రాణం తప్పని సరిగా దరించాలని డిఎస్పి వివి రమణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం గూడూరు పోటుపాళెం కూడలి వద్ద నుంచి డిఎస్పి రమణకుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణ రక్షణ పొందాలన్నారు. రోడ్డు మీదకి వచ్చేటప్పుడు మన కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలని మీ కుటుంబం ఆధారపడి ఉంటుందని అది గుర్తెరిగి అందరూ హెల్మెంట్ ధరించాలని ఆయన పిలుపునిచ్చారు. గూడూరు బైపాస్ రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని కోర్టు సెంటర్ వరకు పోయి తిరిగి టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చినారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్‌డివిజన్ పరిధిలోని సవలయాధికారులు కిషోర్‌బాబు, శేఖర్‌బాబు, స్టేషన్ అధికారులతో పాటు అన్నిస్టేషన్ల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్సాహంగా టేలర్ హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్ట్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని టేలర్ హైస్కూల్‌లో మంగళవారం ఫుడ్ ఫేస్ట్ వనభోజనాలను టేలర్ హై స్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు విచ్చేశారు. ఫుడ్ ఫస్ట్‌ను రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు విద్యార్థులను పాఠశాలకు రోజు పంపించాలనీ విద్యార్థులను ఇంటి వద్ద పోషకాహారాన్ని అందిస్తూ చదివించాలని సూచించారు. పోషకాహారం అంటే ఏమిటని క్లుప్తంగా వివరించారు. ఆరోగ్య ప్రాముఖ్యతను, పిల్లల ఆలోచన విధానాలను, సమాజ తీరు మొదలైన అంశాలను గురించి చక్కగా వివరించారు. ప్రత్యేక పద్ధతులతో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న పదార్థాలతో పోషక విలువలతో కూడిన రుచికరమైన వంటకాన్ని ప్రదర్శించారు. ముఖ్య అతిథితో పాటు టేలర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు పిల్లలు తయారు చేసిన అన్ని రకాల తినుబండారాలను రుచి చూసి వాళ్లను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టేలర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు బి.ఎం. దయానిధి, సి.ఎస్.సుదర్శన్, హఫీస్, అజిత్, ప్రమోద్, శరవణ, మునఫ్, రూబీ, నాగర్జున, అహ్మద్‌బాషా, సురేష్ కుమార్, తౌసిఫ్, భాగ్యరాజ్, రియాజ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోంది ఎన్డీఏ ప్రభుత్వం

**- ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు**
**- పల్లె ప్రాంతాలు ప్రగతి వైపు అడుగులేస్తున్నాయి**
**- సామాజిక భద్రత పింఛన్ల కార్యక్రమంలో**
**- ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించడం వల్లే ప్రల్లె ప్రాంతాలలు ప్రగతి వైపు అడుగులేస్తున్నాయని వారు తెలిపారు. మంగళవారం చిత్తూరు నియోజకవర్గం, చెన్నమ్మ గుడిపల్లె, మిట్టపల్లి తదితర గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, ఒంటరి మహిళలు, ప్రత్యేక ప్రతిభావంతులు, డప్పు కళాకారులు, కిడ్నీ బాధితులు, ఇతర లబ్దిదారులందరికీ.. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు మేయర్ కుమారి అముద, చుడా చైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్‌లతో కలిసి ఒక రోజు ముందే పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న ప్రజలు తమ సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకెళ్ళి, వినతులను సమర్పించగా ఇందుకు వారు సానుకూలంగా స్పందించి, వినతి పత్రాలను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రతి సమస్యకు పరిష్కారం లభించునుందని చెన్నమ్మ గుడి పల్లె, మిట్టపల్లె గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో భరోసా నింపి, లబ్దిదారులకు పించన్లు అందిస్తూ ముందుకు సాగారు. తర్వాత చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒక రోజు ముందే లబ్దిదారులకు పించన్లను అందించడం హర్షణీయమన్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అర్హులైన ఉండి, పించన్లు అందని వారిని కూడా ప్రభుత్వం గుర్తిస్తోందని, వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటి పరిధిలో మంగళవారం ఎన్ టి ఆర్ ‘ పెన్షన్లను సూళ్లూరుపేట మున్సిపాలిటి కమేష్ నర్ చిన్నయ్య పర్యేక్షణలో పట్టణ ప్రాంతంలోని సరసమ్మ కట్ట ప్రాంతంలో ఉన్న వృద్దులకు, వికలాంగులకు , సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్, ఎన్ .విజయశ్రీ చేతుల మీదుగా పెంక్షన్లలను ‘ పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆ ప్రాంతంలో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ఎమ్మెల్యే భర్త పార్ధసారధి , రాజశేఖర్, గిరి, తది తరులు పాల్గొన్నారు.



## అగస్త్తీశ్వరాలయానికి మహర్థశ

**- మహాశివరాత్రి లోపు అభివృద్ధి**
**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ బాపిరెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం పెద్ద కన్నలి అగస్తీశ్వరలయాన్ని సకల సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి బాపిరెడ్డి తెలిపారు. భక్తులు సౌకర్యాలకు పెద్దపీఠ వేసి ప్రధాన ఆలయంతో సమానంగా ఇక్కడ కూడా స్వామి, అమ్మవార్లకు సేవలు నిర్వహిస్తామని చెప్పారు. మొత్తంగా ఈ ఆలయానికి మహార్ధశ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి గ్రామంలో అగస్త్యముని నిర్మితమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధమైన అగస్తీశ్వరాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవి సమేత అగస్తీశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం అర్చకుల వేద ఆశీర్వాదం స్వీకరించారు. స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలను గ్రామస్తులు అందించారు. అనంతరం ఆలయంలో నెలకొన్న సమస్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై స్థానికులు ఈవోకు వినపతిపత్రం సమర్పించారు. పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమానిత్యమైన ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచి పూర్వవైభవం తీసుకొస్తామని తెలిపారు. ఆలయ స్లాబు నుంచి వర్షం కురిస్తే వస్తున్న ఉరుపును అరికట్టి ఆధునీకరిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో వంటశాల, మరుగుదొడ్లు, మూత్రశాలలను, స్నానపు గదులను నిర్మిస్తామని చెప్పారు. దెబ్బతిన్న విద్యుత్ సర్వీసును లైను తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వెలుగులు ఉండేలా చేస్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని వీధుల్లో మైకులను ఏర్పాటు చేసి ఆలయంలో జరిగేన నిత్య సేవలను ప్రచారం చేయడంతోపాటు ఓం నమఃశివాయ నామస్మరణలతో అధ్యాత్మిక వాతావరణం తీసుకొస్తామని తెలిపారు. ప్రధాన ఆలయంలో నిత్యం జరిగే సేవలను ఈ ఆలయంలోని కూడా స్వామి, అమ్మవార్లకు నిర్వహించడానికి ఆ మేరకు పండితులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ పరిసర ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు తొలగించి రూ.40 లక్షలతో ఆలయానికి అనుబంధంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోపు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ఆ తర్వాత వచ్చే ఉత్సవాలలోపు నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు సౌకర్యాలను ఉత్సవాలలోపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లకు ఉత్సవ గొడుగులను అందిస్తామన్నారు. ప్రస్తుతం ఆలయంలో స్వామి, అమ్మవార్ల నిత్యాభిషేక పూజలకు వంశపారపర్యంగానున్న అర్చకునితోపాటు అదనంగా మరో అర్చక స్వామిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను కనులపండువగా నిర్వహిస్తామని చెప్పారు. మొత్తంగా అన్ని హంగులతో ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి మహార్ధశ కల్పిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హయంలో ఆలయానికి తిరిగి పూర్వ వైభవం రానున్న తరుణంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి స్థానిక శాసనసభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ఈ ఈ మురళీధర్ రెడ్డి, అనుబంధ ఆలయాల ఇంచార్జ్, లక్ష్మయ్య, ఈవో సిసి ప్రదీప్ రెడ్డి, టిడిపి నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి., కన్నలి ప్రవీణ్ రెడ్డి, గ్రామ పెద్దలు, సీతారామిరెడ్డి ,కన్నలి రాజశేఖర్ రెడ్డి, ఆదిపు రెడ్డి, వెంకటసుబ్బయ్య ,గ్రామ ప్రజలు,ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు అధికం కావడానికి గత ప్రభుత్వ వైఫల్యాలే కారణం : ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే అమర్ నాథరెడ్డి పాల్గొన్నారు. రెవెన్యూ సమస్యలు అధికం కావడానికి గత ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఇంత పెద్ద ఎత్తున రెవెన్యూ సమస్యలు తలెత్తిన పరిస్థి తులు ఎన్నడూ చూడలేదని, వైకాపా ప్రభు త్వం తీసుకున్నానా ఆలోచిత నిర్ణయాలే ఇందుకు కారణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు పరచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చెప్పిన అన్ని అంశాలను తూచా తప్పక అంచలంచలుగా పూర్తి చేస్తుందని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలియజేశారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను, లోన్లను అందించడం జరుగుతుందని గత ప్రభుత్వంలో ఇష్టానుసారం మంజూరు చేసిన అనర్హులను గుర్తించి చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు పింఛన్దారులకు పింఛన్ సోమ్మును అందజేశారు. మరోవైపు ఏనుగు దాడిలో మృతి చెందిన శంకరప్ప కుటుంబీకులకు రూ. 5 లక్షల పరిహారం ఆయన అందజేశారు. రెవెన్యూ సమస్యల పూర్తి పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నెలరోజుల పాటు నిర్వహిస్తున్నదని కాబట్టి ప్రతి ఒక్కరూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిశోర గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, సబ్ డిఎఫ్ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ నారాయణ, నాయకులు చంద్రారెడ్డి, అమర్నాథరెడ్డితో పాటు పలు శాఖల అధికారులు సిబ్బందితోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వగత్తూరు గ్రామ చెరువు పెద్ద తూము వద్ద పెద్ద గండి

**కేవీబిపురం, మేజర్‌న్యూస్:** వగత్తూరు పెద్ద తూము వద్ద పెద్ద గండి పడటంతో చెరువులో నీళ్లు పూర్తిగా వెళ్లిపోవడం జరుగుతూ ఉండడంతో గమనించిన వగత్తూరు ఆయకట్టు చైర్మన్ అవసరం చెంచుమోహన్ రెడ్డి, రైతులు ఇరిగేషన్ అధికారి బాబుకి తెలియజేయగా వెంటనే స్పందించి జెసిబి, ట్రాక్టర్ సహాయంతో మట్టి తోలు కొని గోతాలుకి మట్టిని నింపి ఆ రంధ్రాన్ని గమనించి పూర్తిగా మూసివేయడం జరిగింది దీని వల్ల వగత్తూరు చెరువుకు పెద్ద ప్రమాదం తప్పింది అవసరం చెంచుమోహన్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధిఅవసరం సురేష్ రెడ్డి బూతు ఇంచార్జ వెంకటేష్ ముకుందరావు రాయపేడు నాగరాజు రెడ్డి మణి పూజారి రమేష్ మునస్వామి షణ్ముగంతలారి నాగురయ్య నాగరాజు పెరుమాళు రాములు సుబ్రమణ్యం రెడ్డి దనరాజ్ రైతులు ఇరిగేషన్ అధికారి బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## కేంద్ర మంత్రి జాదవ్‌ను కలిసిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** తిరుపతి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జాదవ్‌ని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



# నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పత్రికా రంగంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగుతూ.. దేశ , రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా ఏ ఒక్కరికి వ్యతిరేక భావంతో కాకుండా అందరీ ఆధాభిమానాలు పొందుతూ నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజలకు మరింత దగ్గరవుతున్నది నేటి దినపత్రిక సూర్య, 17 వసంతాలు పూర్తి చేసుకుని 18వ వసంతంలోకి అడుగుపెట్టిన నేటి దినపత్రిక "సూర్య" దినదిన అభివృద్ధి చెందుతూ.. నేటి దినపత్రిక సూర్య 2025 వ సంవత్సరం సంబంధించి తిరుపతి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా కలెక్టర్ డా,ఎస్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ బాలకొండయ్య చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు,

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో**

జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయం నందు మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ,ఐపిఎస్ ,నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు , ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక తిరుపతి జిల్లా బ్యూరో పరమేశ్వర్ రాజు, ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్, విలేకరులు ఉమాపతి, ప్రవీణ్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు





# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

- కౌన్సిల్ మీట్లో సవాలు ప్రతి సవాల్
- సంవత్సరం చివరి కౌన్సిల్ సమావేశం రసాభాస
- వేడివేడిగా మండల కౌన్సిల్ సమావేశం



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబసగా మారింది. నిధుల వినియోగంపై వైసిపి వైస్ చైర్మన్లు వెంకట కృష్ణారెడ్డి టిడిపి వైస్ చైర్మన్ రఫీ ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వారి మధ్య మాటల యుద్ధం మొదలైంది. మంజూరైన నిధులు ఎవరి అనుమతితో వినియోగిస్తున్నారని వైసిపి కౌన్సిలర్లు తీవ్ర వాగ్వాదానికి చోటు చేసుకున్నారు. ఇదే సమయంలో టిడిపి నాయకులు, వైస్ చైర్మన్, రఫీ అందరం రాజీనామా చేసి ప్రజా తీర్పుకు వెళ్దామని సవాలు విసిరారు. వెంటనే స్పందించిన వైసీపీ కౌన్సిలర్ ధారా రవి రాజీనామాకు సిద్ధపడ్డారు. అదే సమయంలో మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని సమస్యను సద్దు మని గేటుగా చర్యలు చేపట్టారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# జిల్లా పరిషత్ సర్వ సభ సమావేశంలో రగడ...

- తెలుగుదేశం సభ్యులపై విరుచుకు పడ్డ వైసిపి జడ్పీటీసీలు
- తమకు మండలాల్లో కనీస గౌరవం ఇవ్వలేదంటూ వైసీపీ సభ్యులు సభలో రాద్ధాంతం
- మంచి ప్రభుత్వ మంటే కూటమి ప్రభుత్వానిదే...
- ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మురళీమోహన్



**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** వైసిపి చెందిన జడ్పిటిసి అకారణంగా టిడిపికి చెందిన మరో జడ్పిటిసిపై దురుసుగా ప్రవర్తించడంతో గతంలో ఎన్నడు లేని విధంగా మంగళవారం జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా పరిషత్ నందు నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ సమావేశంలో రగడ గా మారింది ఒకానొక దశలో వైసిపి జడ్పిటిసిలు కొంత మంది తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులపై దౌర్జన్యానికి తెగబడ్డారు. జిల్లా పరిషత్ సర్వసభ సమావేశాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సునీత కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, తిరుపతి ఎంపీ గురుమూర్తి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, రెడ్డి పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, తంబాళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. 11 అజెండాలతో ప్రారంభమైన సర్వ సభ సమావేశం తొలి 30 నిమిషాలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగానే జరుగుతున్న నేపథ్యంలో వైసిపికి చెందిన బైరెడ్డిపల్లి ఎంపీపీ తమ మండల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గాని సభలు సమావేశాలు జరిగిన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ ప్రజాప్రతినిధిగా తమను గుర్తించలేదంటూ సభ దృష్టికి తీసుకురావడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ జడ్పిటిసి కలుగజేసుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి గత ప్రభుత్వ లాగా ఎక్కడ నడుచుకోవడం లేదని అందరికీ గౌరవం ఇస్తూనే ఉందని చెబుతున్న సమయంలో మరో వైసీపీ జడ్పిటిసి గంగవరం ఎంపీపీకి వత్తాసుగా ఎక్కడ మీరు చెబుతున్నటువంటి గౌరవ మర్యాదలు మీ ప్రభుత్వం ఇవ్వలేదంటూ చెప్పడంతో సభలో రగడ ప్రారంభమైంది. ఒక్క టీడీపీ జడ్పిటిసి పై సంఖ్యాబలం అధికంగా ఉన్న వైసీపీకి చెందిన జడ్పీటీసీలు ఎంపీపీలో విరుచుకుపడడంతో సర్వసభ సమావేశం గంటసేపు గంటల గందరగోళంగా మారింది. వైసిపి సభ్యులు కొంతమంది రౌడీలాగా ప్రవర్తించిన సభాధ్యక్షులు వారిని వారించకపోవడం అదే పార్టీకి చెందిన మరో ప్రజా ప్రతినిధి కూడా స్టేజిపై ఉన్నా కూడా వారిని అడ్డుకోకపోవడంతో వైసిపి తరపున సభలో పాల్గొన్న కొందరు జడ్పిటిసిలు ఒకానొక దశలో టీడీపీకి చెందిన జడ్పిటిసిపై చేయి చేసుకొనేందుకు ప్రయత్నించడంతో ఆగ్రహానికి గురైన టీడీపీ ఎమ్మెల్యేలు కలుగజేసుకుని గత ప్రభుత్వ అరాచకాలను తమ ప్రభుత్వంలో చేయాలనుకుంటే ఎవరు చూస్తూ సహించేలేదని, క్రమశిక్షణకు మారపేరుగా ఉన్న తమ కూటమి ప్రభుత్వం అలాంటి అరాచకాలను అణిచివేస్తామన్నారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే కలుగజేసుకొని అధికారులు చెబుతున్న లెక్కలు కేవలం కాగితాలకే పరిమితమైందని, లెక్కల్లో చెబుతున్న అంకెలు నిజానికి లేదని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన జిల్లా పరిషత్ పనుల పై విచారణ వేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కోరారు. అలాగే మహిళ వైసిపి జెడ్పిటిసి సభ్యులు కొందరు సర్వసభ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సభ్యులపై ప్రజాప్రతినిధులపై ఏకవచనంతో మాట్లాడడం వంటి సంఘటనలు చోటుచేసుకున్న సభ వెదకపై ఉన్న పార్లమెంట్ సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు, శాసనసభ్యులు చిరునవ్వుతో ఉండిపోయారు.సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సర్వసభ సమావేశ గందరగోళం చివరకు చిన్న కలెక్టర్ కలుగజేసుకోవడంతో మిగిలిన జెండాలను పూర్తి చేశారు.




# స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గొంతు నొక్కితే ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు : ఎంపీ గురుమూర్తి

**- గురుకుల పాఠశాలల సమస్యలపై నిలదీత**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గొంతు నొక్కితే ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు అని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ హక్కులు సంబంధిత అధికారులు కాలరాస్తున్నారని జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపీతో గొంతు కలపడం విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా స్థానిక సంస్థలకు ఖచ్చితంగా ప్రాధాన్యం ఇవ్వాల్సిందే అని ఎంపీ స్పష్టం చేశారు. కానీ కూటమి పాలనలో రాజ్యాంగం అపహాస్యం అయ్యేలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎంపీ విరుచుకుపడ్డారు. ఇదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా హాజరైన పలువురు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు మాట్లాడుతూ తమ తీర్మానాలకు కనీస విలువ కూడా అధికారులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గురుకుల పాఠశాలల సమస్యలపై ఎంపీ నిలదీశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం చిత్తూరులో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి కీలక అంశాల్ని ప్రస్తావించారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి నియోజకవర్గాల్లో గురుకుల పాఠశాలల్లో సమస్యలను గుర్తించేందుకు ఎన్ని సార్లు తనిఖీలు చేశారని గురుమూర్తి ప్రశ్నించారు. ఎన్ని సమస్యల్ని గుర్తించారు? వాటి పరిష్కారానికి ఎన్ని నిధులు ఖర్చు చేశారని ఆయన నిలదీశారు. ఇందుకు తిరుపతి డీఈవో కుమార్ స్పందిస్తూ కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించామన్నారు. మళ్లీ అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని డీఈవో సమాధానం ఇచ్చారు. అలాగే హాస్టళ్లలో వారానికి ఒకసారి కూరగాయలు కొనుగోలు చేయడం వల్ల చెడిపోతున్నాయని, అలా కాకుండా ఏ రోజుకారోజు తీసుకోవాలని ఎంపీ సూచించారు. సత్యవేడులో ఒక దఫా, అదే నియోజకవర్గంలోని బీఎన్ కండ్రిగలో రెండు దఫాలు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఎంపీ సభ దృష్టికి తీసుకెళ్లారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు రెండు నెలల పొడిగింపు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, తిరుపతి వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలియజేశారు.

# అమరావతిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన టీటీడీ ఈఓ

**ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి టిటిడి ఈవో జె.శ్యామలరావు**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలోని వెంకటపాలెం వద్ద వున్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని మగళవారం టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు సందర్శించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రోజువారి వివరాలను టిటిడి ఈవోకు ఆలయ అధికారులు వివరించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి నిలిచిపోయిన అభివృద్ధి పనులను, నిర్మాణానికి సంబంధించిన వివరాలను, ఆలయంలో రోజువారి జరుగుతున్న కైంకర్యాలను, దాతల సహకారంతో ఇప్పటికే జరుగుతున్న అన్నదాన కార్యక్రమ వివరాలను, ఇతర కార్యక్రమాలను ఈవోకు అధికారులు తెలియజేశారు. టిటిడి సిబ్బందికి అవసరమైన క్వార్టర్స్ , అన్నదానానికి అవసరమైన భవనాలు, భక్తులు వేచియుండేందుకు హాల్, స్వామివారి వాహనాల కోసం వాహనమండపం, ఆహ్లాదకరంగా గార్డెనింగ్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ నిర్మాణానికి ముందు తయారు చేసిన ప్లాన్ ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని టిటిడి ఇంజనీరింగ్ అధికారులను ఈవో ఆదేశించారు. నూతన ఆంగ్ల సంవత్సరాది జనవరి 1వ తేదీ, వైకుంఠ ఏకాదశి రద్దీ నేపథ్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతకుముందు ఆలయానికి ఈవో చేరుకోగానే సాంప్రదాయ బద్ధంగా ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి వేదశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, డిప్యూటీ ఈఈ నాగభూషణం, సూపరెంటెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇస్పెక్టర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన రెవెన్యూ సిబ్బంది



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య 2025 వ సంవత్సరం క్యాలెండర్‌ను మంగళ వారం రెవెన్యూ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవి, విఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు తమ హక్కులు తెలుసుకోవాలి



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌరహక్కుల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహశీల్దార్ మాధవి అన్నారు. మండలంలోని పొదలపల్లిలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఎప్పుడైనా, ఎక్కడైనా పౌరహక్కులకు భంగం కలిగినా, అవతలి వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి పౌరుడు హక్కులను కాపాడుకోవడం కోసం కృషి చేయాలని, అలాగే ప్రతి పౌరుడు చట్టం గురించి తెలుసుకొని, తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భారతి, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీపతిరెడ్డి, పోలీసులు, సంఘసేవకులు బ్యాంకు రెడ్డెప్ప, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉదయం నుంచే పెన్షన్ల పంపిణీ



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పెన్షన్లు జనవరికి సంబంధించి ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31 న ఉదయం ఆరుగంటలకే తలుపులు తట్టి నిద్రలేపి ఇస్తున్న సచివాలయ సిబ్బంది. ఇలా పింఛన్లు పంపిణీ చేయడం వలన పెన్షనర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## మా అనుభవంలో గల భూమిని ఆక్రమించారు!




చౌడేపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని కాటిపేరి గ్రామపంచాయతీ గిరిజాపురంకు చెందిన పీట్ల శకుంతలమ్మ భర్త పెద్దరెడ్డెప్పకు 29 ఎ చింతమాకులపల్లి రెవిన్యూ పైకి 368/1 నందు సుమారు ఒక ఎకరం భూమిని తమ భూమి ప్రక్కలో ఉందని ఖాళీ బీడుగా ఉన్న భూమిని గత 60–70 సంవత్సరాలుగా మా పూర్వికుల నుండి సాగుచేసుకుంటున్నాం. రెండు రోజుల క్రితం ఏడూరు రెడ్డెప్ప కుమారుడు వీరభద్రం అనువ్యక్తి మేము సాగుచేసుకుంటున్న భూమిని అందులో మేము నాటిన ఒక ఏడాది వయస్సు గల మామిడి మొక్కలను పీకివేసి,భూమిని అంతయు చదును చేశారని గిరిజా పురానికి చెందిన శ్రీకాంత్ భార్య నదియా రాణి మంగళవారం డిప్యూటీ తహశీల్దార్‌ను కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## పాకాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి సంజీవరాయుడు



**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్‌లో పాకాల ఎస్.ఐగా ఎం.ఎన్.సంజీవరాయుడు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాకాల ఎస్.ఐ సంజీవరాయుడు మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆఫీస్ వి.ఆర్ నుంచి పాకాల ఎస్.ఐగా మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రామాల్లోనూ సిసి కెమరా ఏర్పాటు



**నగరి, మేజర్ న్యూస్:** ప్రజల సహకారంతో దామరపాక గ్రామంలో రెండు సీసీ కెమెరాలుని ఇన్స్టాల్ చేయడమైనది రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర డిజిపి నేరాలు లేని నేర రహిత రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలోనూ ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని వారి రక్షణను వారే చక్కదిద్దుకునే విధంగా తెలియజేసినందున మేము గ్రామ గ్రామాన మహిళా పోలీసులు మరియు నగరి పోలీస్ స్టేషన్ సిబ్బంది సూచనలు చేయడంతో దామరపాకం గ్రామస్తులు స్వచ్ఛందంగా రెండు కెమెరాలు ఇవ్వడంతో అక్కడ అమర్చడం జరిగింది.

## 97.36 శాతం పింఛన్లు పంపిణీ

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం సాయంత్రానికి 8173 పింఛన్లకు గాను 7957 మందికి మూడు కోట్ల 39 లక్షల 47 వేల రూపాయలు సొమ్ము పంపిణీ చేసి 97.36 శాతంతో మంగళవారం సాయంత్రం 6 గంటల రిపోర్టు ప్రకారం పెద్దపంజాణి మండలం జిల్లాలో మూడవ స్థానంలో నిలిచిందని ఎంపీడీవో బాలాజీ తెలిపారు.

## పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందోత్సవాలు : 32 డివిజన్ టీడీపీ నాయకురాలు



**చిత్తూరు, మేజర్ న్యూస్:** యావత్ ప్రపంచం మెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయితే ఆయన అడుగుజాడల్లో నడుస్తూ చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అభివృద్ధికి అడ్డాగా నిలిచిపోతున్నారని అని 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అందిస్తున్న నాలుగు వేల రూపాయలు ఆరు వేల రూపాయల పెన్షన్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 32 వ డివిజన్ సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ కిషోర్, షాహినూర్ లా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ వృద్ధుల, వికలాంగుల, వితంతు తదితరుల కళ్ళల్లో ఆనందాన్ని చూడడం కోసం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల మేనిఫెస్టో మేరకు అందిస్తున్న నాలుగు వేల రూపాయల, 6000 రూపాయల పెన్షన్ నగదును చిత్తూరు నియోజకవర్గ యంగ్ అండ్ డైనమిక్ పొలిటికల్ హీరో గురుజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు 32వ డివిజన్ నందు లబ్ధిదారులకు అందిస్తున్నాం అని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదేశాల మీదకు చేశామన్నారు. అలాగే చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నేతృత్వంలో డివిజన్ పరిధిలోని ప్రతి లబ్ధిదారులకు మంగళవారం నాడు పూర్తిగా అందించేందుకు కృషి చేస్తున్నామని యావత్ ప్రపంచం మెచ్చిన సీఎం ఉన్నారంటే అది కేవలం మన రాష్ట్రం సీఎంచంద్రబాబు నాయుడు అని ఆయన రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరుస్తున్నారో ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే గురజాల అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా సచివాలయంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను చిత్తూరు శాసనసభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మోహన్, హారిక, కిషోర్, సుజాత పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో నూతన అకడమిక్ కాలేజ్ బ్రోచర్ క్యాలెండరు ఆవిష్కరణ

**- జెఎన్టీయుఏ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ యుజిసి, న్యూ ఢిల్లీ వారిచే 10 సంవత్సరాలకు (2024-25 నుండి 2033-34 వరకు) అటానమస్ హోదా (స్వయంప్రతిపత్తి) పొంది ఉన్నత విద్యారంగంలో దేశానికీ అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావం తులైన విద్యార్థులను తీర్చిదిద్దుతూ బోధన, పరిశోధనలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకోవడం ఆనందంగా ఉన్నదని జెఎన్టియుఏ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు తెలిపారు. యూజీసీ అటానమస్ గుర్తిపు నేపథ్యంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నేడు సాంకేతిక రంగములో ఉన్నత లక్ష్యాలను విద్యార్థులు అందుకునేలా తన పాఠ్యాంశాలను రూపకల్పన చేయడానికి ప్రణాలికను సిద్ధం చేసిందని విద్యారంగములో ఆధునిక సాంకేతికను గరిష్టంగా వినియోగిస్తూ చక్కటి మౌలిక సదుపాయాలతో అపారమయిన అనుభవం గడించిన అధ్యాపక బృందంతో పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ తదనుగుణముగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ముందడుగు వేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వివిధ విభాగాలలో విద్యార్థులు చక్కటి అనుభూతి పొంది ప్రపంచ సాంకేతికను అందిపుచ్చుకొనేలా కోర్స్‌ల రూపకల్పనకి ప్రణాలికను సిద్ధంచేస్తున్నదని సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ విభాగాలలో లలో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కోర్సులను అందిస్తుందని, వీటితోపాటు డిప్లొమా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని ఇంజినీరింగ్ విభాగములో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ పిహెచ్ డి కోర్స్ లను కూడా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ 2025-2026 కు సంబందించిన అకాడమిక్ క్యాలెండరు మరియు కాలేజ్ బ్రోచర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబు,మెకానికల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓడి గణేష్‌తో కలసి ఆవిష్కరించారు.

## కావలి వారి పల్లిలో పింఛన్లు పంపిణీ...



**పాకాల, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ మహిళా నాయకురాలు కృష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలో మంగళవారం కావలివారిపల్లి పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానం చేసిన ప్రకారం పింఛన్లు పెంచి ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడం ఆదర్శ ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంగల్ రాయులు, పంచాయతీ సెక్రెటరీ బషీర, వార్డు మెంబర్ వేణుగోపాల్, జగదీష్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరిలో పి.ఆర్.టి.యు క్యాలెండర్, డైరీల మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణమ్మ, హెచ్.ఎల్.ఎన్.ప్రసాద్ ఆవిర్కించడం జరిగింది. మండల విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళవలసిన భాధ్యత ప్రతి టిచర్ పై ఉన్నది అని వారు పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్స్ తినిపించుకోవడం జరిగింది. ఈకార్యక్రమం పి.ఆర్.టి.యు.రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి,జిల్లా ఉపాధ్యక్షులు హిమబిందు, షహనజ్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, మోహన్ కుమార్, సినియర్ నాయకులు, సురేష్ రెడ్డి, హరికృష్ణ, ఆఖిలభాను ఆనందపిళ్లై, స్వర్ణలత, విశ్వనాథ్, తదిరతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు. ఎన్డీఏ కూటమి నాయకులకు. కార్యకర్తలకు. ప్రజా ప్రతినిధులకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** రక్తదానం చేసే ప్రతి ఒక్కరూ మరో ప్రాణాన్ని నిలబెట్టినట్లని అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శంకర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం శంకర్ యాదవ్ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని.. ఆయన కార్యాలయంలో శంకర్ యాదవ్ యూత్ దాదాపు 100 మంది రక్తదానం చేశారు. జనవరి 1న శంకర్ యాదవ్ బర్త్డే ఉండడంతో బుధవారం రుయా ఆసుపత్రి ముందు పేదలకు అన్నదానం చేయనున్నామని..శంకర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో శ్రీకాంత్, అవినాష్, సాయి, శీను, చైతన్య, నితీష్ తదితరులు పాల్గొనగా.. రుయా ఆసుపత్రి సిబ్బంది మెడికల్ ఆఫీసర్ హరిత, స్టాప్ నర్స్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ రఘురాం చౌదరి తదితరులు పాల్గొన్నారు.







పాఠకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు




# కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార ని గుంటూరు శాసన మండలి సభ్యులు, ఎల్.అప్పి రెడ్డి,కడప కు చెందిన ఎన్.వి.రామచంద్రా రెడ్డిలు వంటి ప్రముఖులు వేర్వేరుగా మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఎఈఓ హరి మాధవ రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ హరిమాధవరెడ్డి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టండి

**చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు**

**15 వ ఆర్థిక సంఘం నిధులను సకాలంలో సద్వినియోగం చేసేందుకు చర్యలు చేపట్టండి**

**క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వేపై క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచండి : జిల్లా కలెక్టర్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలుచేపట్టాలని చిత్తూరు పార్లమెంటు





సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జడ్పీ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు, తిరుపతి పార్లమెంటుసభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎం.గురుమూర్తి, జిల్లా కలెక్టర్ సుమిత్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు, పూతలపట్టు, తంబళ్ళపల్లి ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కె.మురళీ మోహన్, పి.ద్వారకనాథ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, తిరుపతి డిఆర్ఓ నరసింహులు, జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, వివిధశాఖల జిల్లా అధికారులు, ఎంపిపిలు, జెడ్‌పిపి కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఆటస్థలం, సొంతభవనాలు అన్ని వసతులు ఉన్నాయని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధనను చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టే అంశంలో భాగంగా ఉపాధ్యాయులకు మెరుగైన బోధన పద్ధతులను పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కొనేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖలో వివిధ పాఠశాలల్లో అసంపూర్ణంగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని దీనితో పాటు జిల్లా లో అసంపూర్ణంగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఉపాధి హామీ నిధులను పెంపునకు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని సభలో తెలిపారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని, సత్యవేడులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, పూతలపట్టు మండలం తలుపులపల్లి హైస్కూల్‌లో మరుగుదొడ్లు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గట్టు జడ్పీ హైస్కూల్ నందు వంటగది, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, పాల సముద్రంలో వైద్యసేవల నిమిత్తం తమిళనాడుకు వెళ్ళవలసి వస్తుందని పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలని, కుప్పం నియోజకవర్గ గుడిపల్లి ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని కొత్త భవనం అసంపూర్ణంగా ఉన్నదని దాన్ని పూర్తి చేయాలని, ఏర్పేడు మండలం ఎంపీడీఓ కార్యాలయం నిర్మాణమునకు జిల్లా పరిషత్ నిధులతో పాటు అదనపు నిధులను మంజూరు చేయాలని,తద్వారా ఈ భవనం ను పూర్తి చేయగలమని, కుప్పం ఏపీ మోడల్ స్కూల్‌కు రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలు సమీక్ష నిర్వహించారు.

# ఒకరోజు ముందే నూతన సంవత్సర వేడుకలు

**ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందే లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పోరేటర్లు సికే రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ, నగరపాలక



31వ డివిజన్‌లోని బొమ్మగుంటలోని ఎన్‌సిబి కాలనీలో మంగళవారం ఉదయం ఫించన్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య నేతృత్వంలో పింఛన్ల పంపిణీ జరిగింది. తిరుపతిలో 18,907 మంది పెన్షనర్లకు 8కోట్ల 25లక్షలు నగదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రోజును నుంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోందని ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. నూతన సంవత్సర కానుకగా ఉగాది నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం అములుకు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ లోని అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆయన చెప్పారు. వైసిపి నాయకులు ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన కుంభకోణాలు ఒక్కోక్కటిగా వెలుగు చూస్తున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై నిందులు వేయడం వైసిపి నాయకులు మానుకోవాలని సూచించారు. సంస్థ రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, సూపరింటెండెంట్ మధు బాబు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కార్వేటినగరం మండలం పాదిరికుప్పం గ్రామం నుండి కీర్తిశేషులు సుబ్బయ్య వర్ధంతి సంద ర్భంగా వారి సతీమణి .కంజమ్మ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాశ్రమ అభివృద్ధికి తమ వంతు చేస్తామని, ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమారులు కోడళ్ళు, తులసీరామ్ ,కృష్ణ వేణి, లోకనాథం, సుబ్బలక్ష్మి మరియు కుమార్తెలు, మనవాళ్లు , మనవరాలు మోతిలాల్, భార్గవి , పద్మజ, రామోహన్ రావు, వసుంధర, హేమమోహన్ రావు, గుణశ్రీ, మోనిషా, దినేష్ కాంత్, ముని మనవళు, మనవరాళ్లు, హన్షు, గగన్‌దీప్‌రావు, జియాన్సు, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరంమేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని శ్రీకాళహస్తి. సత్య వేడు. సులూరుపేట. వెంకటగిరి నియోజకవర్గాలు ప్రజలకు. ఎన్డీఏ కూటమి నాయకులకు. కార్యకర్తలకు. ప్రజా ప్రతినిధులకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు 2025 నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని వర్గాలు ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కార్యకర్తలు



**కెవిబి పురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరవనీయులు కొండేపాటి గంగా ప్రసాద్‌కి సూళ్లూరుపేటలోని ఆయన స్వగృహం నందు సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పెన్షన్ల పెంపు ఘనతసీఎం చంద్రబాబు నాయుడుదే

**ఓజిలి,మేజర్ న్యూస్:** పేదలకు పింఛన్‌లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని పెన్షన్ పథకాన్ని ప్రారంభించి దేశంలోనే అత్యధిక పెన్ష న్ ఇస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందనితిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు. నూతన పెన్షన్ లు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పలువురు వృద్ధులు, దివ్యాంగులకు , వితంతువులకు ఓజిలి మండల కేంద్రంలోని మరియప్ప కాలనీలో కూటమి నాయకులతో కలిసి నూతన పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందించి లబ్ధిదారుల్లో ఆనందం నింపిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు క్రమంగా పెంచుతూ రూ.2000 చేశారు. జగన్‌రెడ్డి రూ.3000 ఇస్తానని ఐదేళ్లు నాన్చి దగా చేసి విడతల వారీగా పెన్షన్ అంటూ వృద్ధులను పచ్చి మోసం చేశాడని మండిపడ్డారు. దేశంలోనే 65 లక్షల మందికి రూ.4000 పెన్షన్ అందించే ఏకైక ప్రభుత్వం కూటమి అని ప్రశంసించారు. దివ్యాంగులకు రూ.6000, పూర్తి వైకల్యం కలిగిన వారికి రూ.15 వేలు, కిడ్నీ రోగు లకు పెన్షన్ పెంచి అందిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అట్లా మల్లికార్జున్ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలం జయ చంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు,రాజుపాలెం ఆయకట్టు వైస్ చైర్మన్ అందనమాల మల్లికార్జున్ యాదవ్, తెలుగుదేశం ముమ్మడి సుందరయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోటేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సదాశివపురం గ్రామంలో రెవెన్యూ సదస్సులు

**కెవిబి పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సదాశివపురం గ్రామ పంచాయతీ లో రెవెన్యూ సదస్సు ను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి రామాంజులు నాయుడు కేవీబి పురం మండలం సదాశివరావు గ్రామపంచాయతీలో ఘనంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు రామాంజులు నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం జరిగినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు రెవెన్యూ సేవలో దగ్గర చేయుట కొరకు ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులను పంపడం పంచాయతీలో సమస్యలను మండల మేజిస్ట్రేట్ అయిన మునిరత్నం చొరవతో సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతుంది అని తెలిపారు గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ సదస్సులో కూడా ప్రజలందరూ వారి వారి రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ రెవెన్యూ సంస్థలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు సత్యవేడు యువత అద్యక్షులు లక్ష్మిపతి రాజు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలు సదస్సులు ఈరోజు మన గ్రామపంచాయతీలో నిర్వహించడం ప్రతి ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేరుతో జరిగింది ఈ రెవెన్యూ సదస్సు లో ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో కెవిబి పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి, అవసరం సురేష్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గం యువత అద్యక్షులు లక్మిపతి రాజు బిజెపి పార్టీ అధ్యక్షులు శేఖర్ యాదవ్ రాయపేడు సర్పంచ్ బాలాజీ గంగాదరం రాము లక్మయ్య సిద్దంనాయుడు కండ్రిగ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకటేష్ సీనియర్ నాయకులు లింగరాజు నాగరాజు రెడ్డి పురుషోత్తం కుమార్ చెంగల్ రాయులు దనంజేయులు యువ నాయకుడు నరేంద్ర వగత్తూరు బూతు ఇంచార్జ్ వెంకటేష్ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజల పాల్గొన్నారు




## భారతదేశంలో లౌకికతత్వంను కాపాడుకుందాం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** భారతదేశంలో లౌకికతత్వం మత విశ్వా సాలకు వ్యతిరేకమంటూ పెడర్థాలు తీస్తున్న హిందూత్వ శక్తులు నుండి భారత దేశాన్ని కాపాడు కుందామని సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. శ్రీకాళహస్తి సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ వ్యాప్తంగా మనమంతా భారతీయులం. భరతమాత ముద్దుబిడ్డలం కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, దాని ఆధీనంలో ఉండే వివిధ వ్యవస్థలు అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లాంటి హిందూత్వ శక్తులు మతసామరస్యాన్ని దెబ్బతీసి ఓట్ల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. సమానత్వం, ఎదుగుదల కోసం ఆరాటపడుతున్న నిమ్న జాతులను మతోన్మాదాన్ని అస్త్రంగా వాడి అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం అనాదిగా లౌకిక దేశమనీ, హిందూ, ముస్లిం, క్రైస్తవులు భాయీ భాయీ అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారని గుర్తు చేశారు. స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వం, సౌభ్రాతత్వంకు భంగం కలిగించే హిందూత్వ శక్తులపై కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, అన్వర్ బాషా, మణి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీ మణి. శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి అయినటువంటి బొజ్జల బృం దమ్మ మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం16. 33 వార్డులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి. పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్. 16వ వార్డు ఇంచార్జ్ బషీర్. 33వ వార్ ఇంచార్జ్ ఆరుముగం, వెంకటరమణ. మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం సహాయానిధి చెక్కులు పంపిణీ

**- పేద ప్రజలకు వరం**

**- బొజ్జల బృందమ్మ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణ కార్యాలయంలో 7.21.798 ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను తెలుగుదేశం మహిళ నేత బొజ్జల బృందమ్మ. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జీ విజయకుమార్ పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న వారి వివరములు... బాలసుబ్రమణ్యం, ఉదమలపాడు గ్రామం1,24,360, పాలెం కోటా తులసి, శ్రీకాళహస్తి పట్టణం 36,100, గురవయ్య, పెద్ద కనపర్తి 1,43,338, రమాదేవి. ఇలగనూరు1,62,000, వాణి, అరవకొత్తూరు 2,56,00 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్, మహిళలు సుమతి, మల్లీశ్వరి,గోపినాథ్, చౌదరి, అర్ముగం, పాండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే పలు ప్రారంభోత్సవాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లి మండలంలో పలమ నేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారం భోత్సవంగావించారు. బైరెడ్డిపల్లి పంచాయతీ చీలంపల్లెలో గోకులం (పశువుల) షెడ్‌ను, మండల కేంద్రంలో వోల్టేజ్ సమస్య పరిష్కారంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కొత్త పింఛన్ లను పంపిణి చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి త్వరలో ఏర్పాటు చేయనున్న మెటర్నిటీ వార్డుకు సంబంధించి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమాలలో పలు శాఖ అధికారులతో పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భర్త చనిపోయిన 15 రోజులకే పెన్షన్



**కుప్పం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని, మిట్టపల్లికి చెందిన జయ మ్మ భర్త చనిపోయిన 15 రోజులకే పెన్షన్ అందజేశారు. జయమ్మ భర్త వెంకటేశ్ 15 రోజుల క్రితం అనారో గ్యంతో మృతి చెందగా మంగళ వారం టీడీపీ నాయకులు చలపతి ఆధ్వర్యంలో పెన్షన్ అందజేశారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా అర్హులైన వారందరికీ సకాలంలో పెన్షన్ అందివ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో 15 రోజులకే పెన్షన్ ఇచ్చినట్లు చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపి నాయకుడు చలపతి, హైదర్ వాలీ, షబ్బీర్, షరీఫ్, జనసేన ఖాదర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కార రెవెన్యూ సదస్సులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కెనుమాకులపల్లి2 బోయినపల్లి గ్రామ సచివాలయం నందు బోయినపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రైతుల కొరకు మంగళవారం రెవెన్యూ సదస్సును సర్పంచ్ జయరాం మండల డిప్యూటీ తహశీల్దారు కౌలేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమ భూమికి సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల డిప్యూటీ తహశీల్దారు కౌలేశ్ మాట్లాడుతూ రైతుల భూమికి సంబంధించిన ముటేషన్, రీ సర్వే 22ఎ, ఆర్ఓఆర్ ల్యాండ్ గ్రాబింగ్, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ మొదలైన సమస్యలపై ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీ రూపంలో తెలిపితే తక్షణం పరిష్కారం చూపుతామన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మండల సర్వేయర్, వీఆర్వో, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్, పలువురు టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరిస్తాం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల కోసం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ గుర్రప్ప తెలిపారు. రెవెన్యూ సదస్సులోభాగంగా పూతలపట్టు మండలకేంద్రం సచివాలయంలోసదస్సునిర్వహించారు. ఈసమస్యలో పంచాయతీలోని అధిక శాతం మంది భూ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కి అర్జీలు అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి రసీదు ఇచ్చి సమస్యలను రెవెన్యూ శాఖ తరఫున స్వయంగా పరిశీలించి భూ రికార్డులు ప్రకారం ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాస్లమని డిప్యూటీ తాసిల్దార్ మునికృష్ణ. వీఆర్వోలు ధరణి. రాజగోపాల్. చంద్రబాబు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ. టిడిపి నాయకులు గుంటూరు మురళి నాయుడు. చిరంజీవి నాయుడు. ఎండోమెంట్ అధికారి కిషోర్ రెడ్డి. సర్వేయర్లుచంద్రకళ. వీఆర్ఏలు నరేష్. కేశవ. మమత. రెవెన్యూ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు



# ప్రాజెక్టుల భూసేకరణ, నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, తిరుపతి రేణిగుంట బైపాస్ రోడ్డుకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలపై, నిర్మాణ పనులపై ఎన్హెచ్ఎఐ, రెవెన్యూ సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మరింత వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులకు, తిరుపతి రేణిగుంట బైపాస్ రోడ్డు తదితరాలకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలపై, నిర్మాణ పురోగతిపై జెసి శుభం బన్సల్ తో కలిసి వారం వారం సమీక్షలో భాగంగా వర్చువల్ విధానంలో ఎన్హెచ్ఎఐ పిడి లు, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డీఓలు తిరుపతి, సూళ్లూరు పేట, శ్రీకాళహస్తి రామ్మోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న కడప – రేణిగుంట , తిరుపతి – మదనపల్లి, రేణిగుంట – నాయుడు పేట 6 లేన్ వంటి రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారి విస్తరణ పనులు కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని భూ సేకరణలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్ట్ సమీపంలో నాయుడుపేట – తూర్పు కనుపూరు 6 లేన్ల రహదారి తదితర అభివృద్ధి పనులు కూడా టైం లైన్ మేరకు పూర్తి చేయాలనీ సూచించారు. భూసేకరణ పెండింగ్ అవార్డులు త్వరిత గతిన నిబంధనల మేరకు చేపట్టేలా ఉండాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద



చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎన్ హెచ్ అధికారులు సమన్వయంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెన్నై జాతీయ రహదారి 205 కి సంబంధించిన విస్తరణ కొత్త ప్రతిపాదనలకు చెందిన భూ సేకరణ చేపట్టాలని, అలాగే రైల్వే ప్రాజెక్టులు నడికుడి శ్రీకాళహస్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ సేకరణలో ఇబ్బందులు లేకుండా ఆర్డీఓలు, తాశిల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి పాకాల రైల్వే ట్రాక్ డబుల్ లైన్ కు సంబంధించిన భూ సేకరణ పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి ఎన్హెచ్ఎఐ లు తిరుపతి వెంకటేష్, నెల్లూరు ఎంకే చౌదరి, చెన్నై రవీంద్రరావు, తాసిల్దార్లు కలెక్టరేట్ విభాగం డిటి భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు

**జిల్లాలో 2,63,995 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.59 కోట్లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేపట్టాం**
**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో , మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం పండుగ వాతావరణంలో జరిగిందని ఉదయం 6 గం.ల నుండి పెన్షన్ల పంపిణీ ప్రారంభించి జిల్లాలో 2,63,995 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.59 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరి నియోజకవర్గ పరిధిలోని వడమాల పేట మండలం అప్పలాయగుంట గ్రామం నందు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, సంబంధిత అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పలువురికి జిల్లా కలెక్టర్ పంపిణీ చేసి లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని వివరాలు అడగగా అందరూ ఎంతో సంతోషంగా పెరిగిన పెన్షన్లు క్రమం తప్పకుండా అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, తులసి వారికి సెరిబ్రల్ సమస్యతో బాధపడుతున్న విభిన్న ప్రతిభావంతునికి 15 వేల రూపాయల పెన్షన్ ను అందించి బాబును భవిత పాఠశాలనందు నమోదు చేయాలని సూచించారు. అలాగే మునిరత్నం పెన్షన్ లబ్ధిదారుడు కదల లేని స్థితిలో మంచానికే పరిమితమైన వ్యక్తికి 15000 పెన్షన్ అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు, డప్పు కళాకారులకు రూ.3,000 నుండి రూ.4,000 వరకు పెంచడమైనది. అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000 నుండి రూ.6,000 వరకు పెంచడమైనది. %ణవీనూ% పెన్షన్ లు రూ.5,000ల నుండి రూ.10,000 వరకు పెంచడమైనది. ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000ల నుండి రూ.15,000 వరకు పెంచడం జరిగిందని అందులో భాగంగా ప్రతినెలా 1వ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల ఇంటి వద్దకే పించన్ పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి తమ పరిధిలోని లబ్ధిదారులకు వంద శాతం పించన్ పంపిణీ చేయాలని తెలిపారు. పించన్ అందుకున్న లబ్ధిదారులు 1వ తేదీన క్రమం తప్పకుండా పించన్ అందుతోందని, అలాగే జనవరి నెల ఫించన్ ఒక రోజు ముందుగా పంపిణీ చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బందితో కలిసి ఉదయం నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,66,342 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.71 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామని అన్నారు. ఏదేని కారణం చేత పెన్షన్లు నిన్న తీసుకోలేని వారికి జనవరి 2వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని, తప్పకుండా వారు వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. అలాగే గత నెలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేస్తున్నామని అన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి ఈ నెలలో 214 మందికి వితంతు పింఛన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట తాసిల్దార్ జుబేదా బేగం, ఈఓపిఆర్డి దయాసాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానీ భాష, సర్పంచ్ శేషాద్రి రెడ్డి తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

